# చిచ్చురగిల్చిన చీకటి

పైడిపాల



నిశాటవిలో ఓ మూల నిప్పంటుకున్నట్టు తెల్లవారుతోంది.

వ్యాపిస్తున్న అగ్ని వెలుగులా సూర్య కిరణాల ఎర్రటి ఛాయలు.

లుగుని చూసి నలుదిక్కులకు కకావికలై ఎగిరిపోతున్న పక్షులు.

కొంపలంటుకున్నట్టు రోడ్డు మీద హడావిడిగా నడుస్తున్న జనం.

జనంతో జనంకోసం జనంచేత నడపబడుతున్న ప్రజాస్వామ్యంలాంటి రకరకాల వాహనాలు.

ఉన్నట్టుండి రోడ్డు పక్క ఓ గుంపు అంతకంతకీ జనం తేనెటీగల తుట్టలా వచ్చి చేరుతున్నారు. ఏదో సామెత చెప్పినట్టు అంతమంది జనం చేరడానికి కారణమేదో ఉండాలనుకొని గుమిగూడుతున్నారు. వెర్రిజనం. ప్రాణంవున్న మనుషులతో బాటు ప్రాణంలేని సైకిళ్లు, స్కూటర్లు, మోటర్లు చిన్నకార్లు....వచ్చి అక్కడ ఆగిపోతున్నాయి. ఇంతకీ గుంపు మధ్యనున్న విచిత్రమేమిటో మాత్రం చాలా మందికి తెలీదు. మోళీకో ఇంకో మోసానికో అది వేళకాదు. ఇంతలో 'ఏమిటి?' అనే ప్రశ్న ఉష్ణసంవహన విధానంలో వున్న మనుషుల ద్వారా లోపలకెళ్ళి తిరిగి అదేరీతిలో 'పసిగుడ్డు నెవరో పారేశారు' అనే సమాధానం వచ్చింది.

'ఏ తల్లి కని పారేసిందో యెంత చక్కా వున్నాడే తల్లీ!'

''ఆ తల్లి మనిషో రాక్షసో యింత అందమైన పాపణ్ని పారేసుకోడానికి.'

'ఏ దిక్కుమాలిన నంజ కందో పాపం ...'

'ఎంత బజారు ముండైతే మాత్రం దాన్ని గుండా, రాయా?'

'కన్న తీపైనా లేని కఠినాత్మురాలు నారాయణమూర్తీ!'

'ఆ పెళ్ళి కాపిదానికొచ్చిన రోగాలమో!....'

ఆడా మగా అని లేకుండా ఎవరి నోటి కొచ్చినట్టు వాళ్ళు చేస్తున్న వ్యాఖ్యానాలు వడిసెలలా తగుల్తున్నాయి దూరంగా నిల్చున్న ముత్తేలమ్మకి. ఇంకా చదువుకున్న బాబులు సణుగుతున్నదేదో తనకర్థం కావడం లేదు. ఆ రాళ్ళ వర్షంలో పెల్లుబుకుతున్న మాతృ మమతతో హృదయం రంపపు కోతకు గురవుతుంటే వెళ్ళి కుర్రాణ్నెత్తుకొని 'వీడు నా బాబు' అని గట్టిగా అరవాలనిపించింది, కాని ప్రజలు నమ్మరు. నమ్మితే మాత్రం చిత్రవధ చేస్తారు. అంతకంటె గుండె రాయిచేసుకొని ఏం జరుగు తుందో చూడాలి.

ముత్తేలమ్మ మెదడులో నవాలక్ష ఆలోచనలు.

ముత్తేలమ్మ హృదయంపై కోటానుకోట్ల సమ్మెట పోట్లు.

ముత్తేలమ్మ కళ్ళనుండి ధారాపాతంగా కన్నీటి బిందువులు.

గుంపు కొంచెం పలచబడింది, మోటర్లు స్కూటర్లు....వేటిదారిన అవి పోతున్నాయి. పదోపరకో మిగిలారు, ఇప్పుడు ముత్తేలమ్మకి జనం మధ్య పాపడు స్పష్టంగా కనిపిస్తున్నాడు. దగ్గరకెళ్ళి

గుంపులో తనూ నిల్చుందామనుకుంది. కాని ఎవరైనా పోలికలు గుర్తిస్తే?.... ఇంకేమైనా వుందా? సిటీ బస్ స్టాప్‌లో నిల్చుని తదేకంగా పాపడి వైపే చూస్తోంది ముత్తేలమ్మ.

"నెంబర్ టెన్ ఎక్కవేటీ?" ఇంత వరకు వెనకనే కాచుకూర్చున్న రోడ్ సైడ్ రోమియో బస్సెక్కుతూ హెచ్చరించాడు ముత్తేల్ని.

'తూ! సచ్చినోడా' వినిపించీ వినిపించనట్టుగా అని ముఖం తిప్పేసుకుంది.

'ఆడది కనిపిస్తే సాలు యేం పొయ్యే కాలమో యెనకాలే పడతాదు యెదవలు!'

అతగాడు బస్సెక్కిపోవడంతో ముత్తేలమ్మ మనసు కాస్త కుదుటబడింది. ఆ బిడ్డ వైపే రెప్పవేయకుండా చూస్తోంది. ఆ పదిమంది కూడా లేరిప్పుడు. ఎవరి ముట్టుకు వాళ్ళు వెళ్లిపోతున్నారు. ఈసారి ఏదో చిన్న కారాగింది.

ముత్తేలమ్మ హృదయంలో ఆశలు చిగిర్చాయి. కళ్లు ఆనందంతో మిల-మిలా మెరిశాయి. ఆతృతతో అటే చూస్తోంది. ఆయమ్మ తప్పకుండా తీసికెళ్తాది.

చిన్న కారులోంచి దిగిన ఆరిందాని చూసి పాపడు 'కేర్' మన్నాడు. ఓ సారి ఎగాదిగా చూసి ఓ రూపాయి కాగితం చేతిలో పెట్టి కారెక్కింది.

ముత్తేలమ్మ ఆశల్ని నేలమట్టం చేసి కారు ముందుకు దూసుకుపోయింది పొత్తిళ్ళలో పాపాయికేం తెలుసు రూపాయి విలువ?—గుక్కపట్టి యేడుపు. ముత్తేలమ్మ హృదయంలో విచ్చుకత్తులు గుచ్చుకుంటున్నాయి.

ఏడుస్తున్న బాబు ఒక్కసారిగా ఊరుకొన్నాడు. చూళ్ళేక కళ్ళు మూసుకున్న ముత్తేలమ్మ అటువైపు చూసింది. ఎవరో బిచ్చగత్తె.... అవును, బిచ్చగత్తె బాబును గుండెల కదుముకొంది. ముష్టిదాని చేతుల్లో పాపడు ..పాపడి నోట్లో సగం అప్పునాదిత మైన ముష్టిదాని ముంతల్లాంటి రొమ్ములు.

'తనకంటె ముష్టిదే నయం!"

---

అత్యాస ఒక్కోసారి మమతల్ని సూకటివేళ్ళతో సహా పెళ్ళగిస్తుంది.

జమీందారు అవుతాడనుకొన్న పసివాడు కళ్లులేని కబోది అయిన నాడు 'అత్యాస' స్థానం ఏమిటీ! ?

---

ముత్తేలమ్మ గుండెల్లో గుబగుబలు.... బిచ్చగత్తె పాపణ్ని తీసుకుపోదుగదా! తీసుకుపోతే తన ప్రయత్నమంతా వృధా! అలా జరిగితే ఏమైనా సరే తను వెళ్ళి పాపణ్ని లాక్కోవాలి. అది ఇవ్వనంటే తన కొడుకేనని ఎలా దబాయించడం? పోనీ తృణమో పణమో దానికి ముట్టజెప్పి పాపణ్ణి దక్కించుకోవాలి.

'అమ్మయ్య! పాపణ్ణి పండేసి యెల్లి పోతున్నది ముట్టిది.''

ఈసారి ఎవరో చదువు కుంటున్న అమ్మాయి ఆగి చూస్తోంది. 'ఇలాంటమ్మ తీసికెళ్తే బాబు కలెక్టరవుతాడు!.

స్కూటరు మీద వచ్చి ఆగన బోయ్ ఫ్రెండ్ ఆ అమ్మాయినెక్కించుకొని వెళ్ళిపోతున్న వాళ్ళేదో ఇంగ్లీషులో మాట్లాడు కుంటున్నారు.

'ఏటి సెపుకున్నా యే వొరుగుద్ది!'

క్షణక్షణానికీ ఆశ సన్నగిలి పోతోంది. దబ్బున్న వాళ్ళంతా ఆగి చూసి వెళ్ళి పోతున్నారు.

## ది గ్రేట్ లీడర్స్

క్రొత్తగా వచ్చిన డాక్టరు మెంటల్ హాస్పిటల్‌లోని పేషంట్లని పరీక్షిస్తున్నాడు.

''నీ పేరు అప్పారావు కదూ?'' ఒక పేషంటుని ప్రశ్నించాడు డాక్టర్.

''సారీ... నేను జవహార్‌లాల్ నెహ్రూని.'' ధీమాగా సమాధానం యిచ్చాడు అప్పారావు.

''ఎలా నమ్మటం?'' నవ్వుతూ అడిగాడు డాక్టర్.

''కావాలంటే కృశ్చేవ్‌ని అడగండి.''

''సారీ...అతనెవరో నాకు తెలియదు.'' ప్రక్కనే వున్న మరో పేషంట్ సమాధానం యిచ్చాడు.


''చూడండి నెహ్రూ, కృశ్చేవ్ గార్లూ దేశంగాని దేశంలో మనం ఇలా తలవంచే కంటే మన మన దేశాలు వెళ్ళిపోవటం ఎంతయినా మంచిది. నేను మా దేశం వెళ్ళిపోతున్నా...'' అంటూనే ఆ ప్రక్కనే వున్న మరో పేషంట్ జారుకుంటున్నాడు.

''అతనెవరూ?'' అర్ధంకాక అడిగాడు డాక్టర్.

''ఆయనప్పుడప్పుడూ తనే కెనడీ అంటుంటాడు లెండి'' ప్రక్కనే వున్న కాంపౌడరు అన్నాడు.

డాక్టర్‌కు ఎందుకో అనుమానం వచ్చింది. ''నువ్వెవరు?'' కాంపౌండరును అడిగాడు.

''నేను లాల్‌బహాదూర్ శాస్త్రినిలెండి.''




'ఎవరిక్కావాలి!'

గ్లాస్కో పంచెలు, నారోకట్ పాంట్ లు సూటులు.... లంగాలు, షర్వాలు, ఖరీదైన చీరలు....ఇంకా చిరిగిన చీరలు, నలిగిన లుంగీలు, నగ్నంగా కనిపిస్తున్న క్రీగాళ్ళు వస్తున్నాయి, ఆగుతున్నాయి — పోతున్నాయి.

ముత్తేలమ్మ గుండెల్లో మబ్బులు.... ఉరుములు.... మెరుపులు.... హోరు మనే గాలి.

అందమైన ఆడవాళ్ళ జోళ్ళు చూసినా, ఖరీదైన బూట్లు చూసినా ముత్తేలమ్మలో ఆశ వర్షంలో పచ్చికలా మెరుస్తోంది.... కట్లతోను, గాయాలతోను వికృతంగా వున్న పాదాలు చేరువేతున్నప్పుడు ముత్తేలమ్మలో భయం వధ్యశాలలో పశువులా అరుస్తోంది.

ఇంతలో ఎవరో బిచ్చగాడు దగ్గరగా వచ్చాడు. ఇంకెవరూ లేరు. బిచ్చగాడు కుర్రాణ్ణి పరీక్షగా చూస్తున్నాడు.... మోకాళ్ళ మీద కూర్చున్నాడు. బాబు పొత్తిగుడ్డల్లో నలుగురూ వేసినవి తీసుకోడానికేమోనని ఆత్రంగా గమనిస్తోంది.

'అయ్యో!, చేతుల్లోకి తీసుకుంటున్నాడు సచ్చినోడు!'

ముత్తేలమ్మకి ఒక్కసారి పరుగెత్తుకెళ్ళి ఆ బిచ్చిగాడి పీక నులిమి చంపాలనిపించింది. వాడి వంటినిండా కట్లు కట్లమీద ఎర్రటి మరకలు....మాసినగడ్డం చేతిలో

కర్ర....చూడ్డానికి అసహ్యంగా వున్నాడు. వాడు తీసుకెళ్ళి ఏం చేసుకుంటాడు గనుక!

'అయ్యో! తీసుకు పోతున్నాడు ముద నష్టపోడు'

బిచ్చగాడు కుర్రాణ్ణి తీసుకొని వడి వడిగా నడుస్తున్నాడు. అడ్డుపనే వాళ్ళే వరూ లేరు. ఒకళ్ళిద్దరు చూసినా పోసీలే కలో గంజో కాచి పోస్తాడనుకున్నారు. వెళ్తున్న బిచ్చగాడివంక కళ్ళప్పగించి చూస్తోంది ముత్తేలమ్మ.

బిచ్చగాడు కనుమరుగవుతున్నాడు ముత్తేలమ్మ ఒళ్ళెల్లా వణికి పోతుంది. బాబు జీవితం అధోగతి పాలవుతుందనే ఆవేదన. చేజేతులా చేసుకున్న దానికి పశ్చాత్తాపం....అడుక్కునే వెధవ బిడ్డని తీసుకు పోతున్నందుకు కసి వాణ్నేదో చెయ్యాలి. ఏం చేద్దామన్నా చెయ్యలేని నిస్సహాయమైన స్థితిలో ముత్తేలమ్మ—ఆ పాపడి కన్నతల్లి!

'ఆ యెదవకూడా పిల్లలు కావాలా!'

ఏమైనా సరే పిల్లాణ్ణి తీసుకెళ్ళ నియ్యా దానికి వీల్లేదు కాని ఎలా! కావాలని తీసుకెళ్లేవాడు తిరిగివ్వమంటే ఇస్తాడా? పోనీ వాడిచేతుల్లో బిడ్డని లాక్కొని పరిగెడితే? పోలీసులు పట్టుకుంటారు నేరం బయట పడుతుంది. బతిమాలి ఏదైనా ముట్ట జెపితే....?

ఏదైనా సెయ్యాల బిడ్డణ్ణి దక్కించు కోవాల'

యముడి వెంట సావిత్రిలా బిచ్చగాన్ననుసరించింది ముత్తేలమ్మ. సందులూ గొందులూ తిరిగారు గనుక దూరం తెలీ లేదు గాని రెండు మైళ్ళైనా వుంటుందను కొంది. ఓ చెట్టు పక్కనే ఆనుకొని వేసిన గుడిసెలోకి వెళ్ళిపోయాడు పాపడితో సహా బిచ్చగాడు దూరంగా నాలుగైదు గుడిసెలు తప్పిస్తే అంతగా మనుష్య సంచారం ఉన్నట్టులేదు. వెళ్ళే వాణ్ని గట్టిగా పిలుద్దామని పించింది కాని గొంతు పెగల్లేదు. తిరిగి వస్తాడేమోనని గుడిసెకు దూరంగా నిల్చుని చూస్తోంది కాని ఎంత సేపటికి బిచ్చగాడు బయటికి రావడంలేదు. విసుగెత్తిన ముత్తేలమ్మకి గుడిసెలోకి వెళ్దామని పించింది. కాని ఘట్టిగా పాతికదాటని తను లోపల కెళ్తే ఏం ప్రమాదాన్నెదుర్కో వలసి వస్తుందో సాహసించి అడుగు ముందుకు వెయ్య లేక పోయింది.

అప్పట్లో వాడు రాడని నిర్ణయించు కొంది కడుపులో ఆకలి మంట శోకం —ఇంక నిలబడి లేక పోయింది. ఏం చెయ్యాలమో తేల్చుకోలేని అయోమయ మైన స్థితిలో వెను దిరిగింది.

ఆమె ఆలోచనలు ఇంటి మీదకు.... ఇంటి మీద నుండి గతంలోకి....

* * *

"ముత్తేలూ, ఇయ్యేల పని మానే త్తానే" అన్నాడు సీతారావుడు.

"ఏటిశేషం?" అంది ముత్తేలు కను బొమ ఎగరేసి.

"విన్నాదిలి పొద్దుటే యెల్ల బుద్దెయ్యుదం లేదే" విప్పారిన కళ్ళలోకి అదే పనిగా చూస్తున్నాడు.

"ఎల్లకపోతే బువ్వేలా గొత్తాది మావా!" అంటూ భుజం మీద చెయ్యేసింది.

"ఇయ్యాల ఓనరు డబ్బులిత్తాడుగా. రాత్రొచ్చేటపుడు ఇన్ని మల్లెపూలు తెచ్చి...." అతని నోటిని ఓ మృదువైన హస్తం మూసింది. నవ్వుతూ చొక్కా వేసుకొని బయటకు నడిచాడు సీతారావుడు.

"మావకి తనంటే బోల్డు ప్రేమ' అని మురిసిపోయింది ముత్తేలు. అవును మరి అంత మోజు గనుకే ఇంట్లో వాళ్ళకి ముత్తేలమ్మని చేసుకోవడం ఇష్టం లేక పోయినా వేరే కాపురం పెట్టి రెక్కల కష్టం మీద పోషిస్తున్నాడు ఇద్దరు మగ పిల్లలున్నారు ఈ పారి ఆడపిల్ల పుడితే పుట్టకుండా చేయించు కుందామని ...

సాయంకాలం ముస్తాబై కూర్చున్న ముత్తేలు చెవుల్లో పిడుగులాంటి వార్త' సీతారావుడు లారీతో చెట్టుగుద్దేసి అక్కడే ప్రాణాలొగ్గేశాడట! లారి ఓనరు దహన సంస్కారాలు మాత్రం చేయించి 'తాగి లారీ లెక్కితే వాపకేం చేస్తా'రని తప్పించు కున్నాడు. సీతారావుకు తాలూకు


ఫోన్ : 917

వాసవి ప్రొవిజన్స్ & జనరల్ స్టోర్స్

పప్పుల వీధి, : : నెల్లూరు, (ఎ.పి.)

మీకు ఎటువంటి శ్రమలేకుండా శుభ్రపరచి, పోలిథిన్ బాగ్స్‌లో భద్రపరచిన పల సరకులు మా వద్ద చిల్లరగానూ, టోకుగాను లభించును. హోం డెలివరీ సదుపాయం కలదు. రుచికి, శుచికి నాణ్యతగల వస్తువులే మావద్ద లభించగలవు.

యావదాంధ్ర ప్రజలకు మరో క్రొత్త కానుక! మా కంపెనీ తయారీ V. S. వక్క పొడినే ఎల్లప్పుడూ వాడండి!

ప్రొప్రయిటర్ : వాకాటి సుబ్రహ్మణ్యం.

బంధువులా కర్మ అయ్యేవరకు వుండి ఎవరి దారిన వాళ్ళు వెళ్ళిపోయారు. పోతూ పోతూ 'రాజులాంటి వాణ్ని దాని యేదా న్నెట్టుకుంది. అని అక్షితలు వేసి మరీ వెళ్ళారు. ఇద్దరు పిల్లలు మల్లా నీ ల్లోను ఉంది, ఎలా నెగ్గు కొస్తాదో యేమిటో' అని సానుభూతి చూపించిన ఇరుగు పొరుగు మూడో బిడ్డ భూమ్మీద పడే వరకు ఆదుకున్నారు.

తనంతట తను లేచి తిరిగేటప్పటికి ఏపూటకాపూట తడుముకోవలసిన అవ సరం యేర్పడింది. పెద్ద కుర్రాణ్ణి నౌకరీ చేయిస్తోంది. రెండో వాడింకా చిన్నాడు. మళ్ళీ ఈ పసికందు నెలా పెంచడమనేది సమస్యగా తయారయింది వయస్సులో వున్న తనని చూసి వల్లో వేసుకుందామనుకునే వాళ్ళు సాయం చేస్తామని అడుగుతూనే ఉన్నారు తను మాత్రం రావడు లేని బతుకెందు కను కొంది కాని లోకజ్ఞానం తెలీని పసికం దుల కోసం చితిక్కా తప్పడం లేదు!


హఠాత్తుగా ఓ రోజు ఆ వూరంతా ఓ వార్త పొక్కింది—కొత్తగా ఆ వూరొచ్చిన డాక్టరు అప్పల నరసమ్మ నాలుగో కొడుకని! తిరునాళ్ళలో తప్పి పోయిన కొడుకు కనిపించక పోతే కడి వెడు పిల్లలున్న అప్పల నరసమ్మ సరి పెట్టుకొని యింటి కొచ్చేసింది. మళ్ళీ ఇన్నాళ్ళకు అదృష్ట వశాత్తు డాక్టరు చేతి మీద పచ్చ బొట్టు చూసి అప్పల నర సమ్మ ఆనవాలు పట్టింది. తప్పిపోయిన కుర్రాణ్నెవరో ధనవంతులు పెంచుకొంటే ఇంత వాడయ్యాడట! డాక్టరు నిజం తెలుసుకొని ఇప్పుడు అప్పల నరసమ్మ కుటుంబానికి సాయం చేస్తున్నాడు....

ఈ సంగతి తెలిసిన ముత్తెలమ్మ మెదడులో మెరుపులాంటి ఆలోచన— ఈ పసికందుని ఊరికి దూరంగా వున్న పట్నంలో రోడ్డుమీద వదిలేస్తే ..డబ్బున్న వాళ్ళెవరైనా తీసుకెళ్ళి పెంచుకుంటే.... బాగా చదివి పెద్ద ఉద్యోగస్థుడవుతాడు.... అంతకంటె తనకేం కావాలి!

'పాపడు డబ్బున్న మారాజు కావాల..

* * *

ఆలోచిస్తూ ఎక్కడ కొచ్చిందో తనకే తెలీదుగాని ఎదురుగా 'టీ' దుకాణం కని పిస్తోంది. పని పైసలు పెట్టి ఓ టీ తాగి కొంచెం స్థిమితపడింది. ఏం చెయ్యాలో తేల్చుకోలేని సంగ్దిగ్ధమైన అవస్థ. దిద్దుకో లేని పొరపాటు జరిగిపోయింది. ఇపుడు వట్టి చేతుల్తో ఇంటికెళ్తే పిల్లలకూ ఇరుగు పొరుగువాళ్ళకీ ఏం జవాబు చెప్పాలి? పాపణ్ణెవరో జమీందారుగారు పెంచుకుంటా మని తీసుకెళ్ళారని చెప్పాలా?—వాళ్ళను మోసపుచ్చినా తను అనుక్షణం బాబు గుర్తుకొస్తుంటే ఆ రంపపు కోత భరించ గలదా? హృదయాన్ని పాషాణంగా మార్చు కుని ఈ పనికి సిద్ధపడింది. ఇప్పుడు పాషాణం హృదయమైపోతోంది.



"ఏమైనా సరే. బిడ్డణ్ని తెచ్చుకోవాల–లేదా నేనైనా సావాల.''

ముత్తేలమ్మ మళ్ళీ బిచ్చగాడి గుడిసెకి పరిగెత్తింది. ఆ పరుగులో చొరవ... తెగింపు.... ధైర్యం....

ఇంతకు ముందుకంటె వేగంగా ఆ ప్రదేశం చేరుకొంది. అదృష్టం! ... గుడిసె లోంచి బిచ్చగాడు బయటకు వెళ్తున్నాడు. ఆశ్చర్యం!—అతగాడికి ఇంతకు మునుపు చూసినట్టు కట్లు, గాయాలు లేవు!

బిచ్చగాణ్ని పది గజాలు దూరంగా వెళ్ళనిచ్చి గుడిసె ద్వారంలో అడుగు పెట్టింది. ఆ అడుగులో తెలివి.... సాహసం....ఆత్రుత....

'ఆడు రాకుండా పిల్లగాడితో లగెత్తాల'

లోపలకు తొంగి చూసింది. ఎవ్వరూ లేరు. నులక మంచంమీద పక్కకు వత్తిగిలి పడుకున్న పాపాయి చీకటిలో అస్పష్టంగా కనిపిస్తున్నాడు. గట్టు తెంచుకున్న మాతృత్వంతో నాలుగంగలలో మంచం దగ్గరకు చేరింది.

బాబును భుజంమీద వేసుకొని మెడను ముద్దులతో నింపేసింది.

ఆమె హృదయంలో మమత....దృష్టి ఆనందం....! ఆ సంతోషంలో బాబును రెండు చేతుల్తో పైకెత్తింది— నిద్రపోతున్నాడనుకుంటున్న పాపడి రెండు కళ్ళు స్థానంలో గుడ్లు పెరికేసిన ఎర్రటి రెండు గుంటలు....!